క్లుప్తంగా

శ్రీసరస్వతి శిశుమందిర్‌లో గాయత్రి యజ్ఞం



గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్న వేదపండితులు

జనగామ: పాఠశాలల పునఃప్రారంభం పురస్కరించుకుని గురువారం మొదటి రోజు పట్టణంలోని బీరప్పగడ్డ ఏరియా శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గాయత్రి యజ్ఞం నిర్వహించారు. వేద పండితులు ముఖేష్ మంత్రోచ్ఛారణలనడుమ పూజా కార్య క్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు, జ్ఞానం కలుగాలని కోరుతూ నిర్వహించిన యజ్ఞంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానాచార్యులు ఏశబోయిన బాలనర్సయ్య, పాఠశాల అధ్యక్షుడు బుస్సా సిద్ధేశ్వర్, కార్యదర్శి జైన రమేష్, పూర్వ విద్యార్థి గీతేష్ బజాజ్, ఆచార్యులు కొత్తపల్లి స్వప్న, సీహెచ్ కృష్ణవేణి, ఎస్.అర్చన , జి.శిరీష, తల్లిదండ్రులు పర్వీన్, స్వాతి, కల్యాణి, రేణుక, శరత్‌బాబు, రవి, శివ శంకర్, వెంకటేశం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎల్‌ఓసీ అందజేస్తున్న కిరణ్‌కుమార్

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. గురువారం బండనాగారం గ్రామానికి చెందిన సిద్దిని స్వప్న కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా మంజూరైన రూ. 3లక్షల రూ. 3 లక్షల ఎల్ ఓసీని కిరణ్‌కుమార్‌గౌడ్ నాయకులతో కలిసి అందజేశారు. ఇప్ప శ్రీధర్‌రెడ్డి, జంగిలి స్వామి, చల్ల సురేందర్‌రెడ్డి, రాజలింగం, నరేష్, పరశురాములు, నర్సింహులు, బాపురాజు, సాయి బాబ, హరికృష్ణ పాల్గొన్నారు.

విభేదాలు సృష్టించడానికే అసత్య పోస్టులు..



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

తరిగొప్పుల: బీఆర్‌ఎస్ పార్టీలో విభేదాలు సృష్టించడానికే కొందరు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ వాట్సాప్ గ్రూప్‌ల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ మండల నాయకుడు బూస యాదగిరిపై కాంగ్రెస్ పార్టీ సోషల్ వారియర్స్ గురువారం స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో పోస్టులు పెట్టడంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మండలంలో విఫలమైందని, అందుకు బీఆర్‌ఎస్ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికార ప్రతినిధి చిలువేరు లింగం, బూస యాదగిరి, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, నేతుల సత్తయ్య పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో వేలం



వేలం నిర్వహిస్తున్న ఈఓ వంశీ

బచ్చన్నపేట: కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో వివిధ హక్కుల కోసం వేలం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు. గురువారం వేలం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. వేలం కాల పరిమితి ఒక సంవత్సర మాత్రమే ఉంటుందన్నారు. లడ్డూ, పులిహోర రూ. 2.95 లక్షలలకు వరంగల్ వాసి ముగ్గు ప్రవీణ్, పూజా సామాను విక్రయానికి 15.09లక్షలకు కొడవటూర్‌కు చెందిన మిన్నాలపురం యాకమ్మ వేలం దక్కించుకున్నట్లు చెప్పారు. సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి పర్యవేక్షకులుగా హాజరు కాగా ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ప్రధాన పూజారి ఓం నమశివాయ, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, బండారి శ్రీనివాస్, గంగం భానుప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చిల్పూరు: పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ వెంకన్న



జఫర్‌గఢ్: నోట్ బుక్స్ అందజేస్తున్న ఉపాధ్యాయులు



దేవరుప్పుల: స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



మోగిన బడిగంట

వేసవి సెలవులు ముగిసి 2025–2026 విద్యా సంవత్సరం గురువారం ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో బడిగంట మోగింది. ఈ సందర్భంగా పాఠశాలలను మామిడి తోరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి, కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వాగతం పలికారు. కాగా, పలు పాఠశాలల్లో అధికారులు, తదితరులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని మాధాపురంలోని పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో వారికి ఉపాధ్యాయులు వినూత్నంగా ప్లకార్డులతో థ్యాంక్స్ చెప్పారు. - సాక్షి నెట్‌వర్క్



కొడకండ్ల: కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించి స్వాగతం పలుకుతున్న అధ్యాపకులు



దేవరుప్పుల: మాధాపురంలో విద్యార్థులకు ప్లకార్డులతో థ్యాంక్స్ చెబుతున్న ఉపాధ్యాయులు



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాగతం పలుకుతున్న హెచ్‌ఎం వెంకటలక్ష్మి



చిల్పూరు: విద్యార్థులకు పువ్వు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



లింగాలఘణపురం: నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి



పాలకుర్తి: ఈరవెన్ను పాఠశాలలో పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం నరేందర్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

లింగాలఘణపురం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి స్వర్ణలత అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లిలో వనపర్తి పల్లెదవాఖానా డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వ్యాధులపై అవగాహన కల్పించారు. కేవలం మందులతోనే కాకుండా యోగా, మానసిక పరివర్తనతో బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని కొన్ని యోగా ఆసనాలను నేర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, పల్లె దవాఖానా డాక్టర్ బి.కిరణ్, సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్‌ఎంలు భాగ్యలక్ష్మి, సువర్ణ, ఆశ వర్కర్లు శ్రీదేవి, పద్మ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బచ్చన్నపేట: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల ఉపాధ్యక్షురాలు కొమ్ము శిరీష పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 26, 27 తేదీల్లో లింగాలఘనపురం మండలంలోని దీప్తి ఫంక్షన్‌హాల్లో నిర్వహించనున్న కేవీపీఎస్ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. బొడ్డు కర్ణాకర్, పికిలి భాగ్య, శ్రీపతి నరేష్, రామగళ్ల సుహాసిని, గుండ రవి, పికిలి రవి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి



దేవరుప్పుల: కడవెండిలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి



రఘునాథపల్లి: అంగన్‌వాడీ బాటలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండలో..



బచ్చన్నపేట: ర్యాలీలో హెచ్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు

దేవరుప్పుల/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట: చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వడ్లకొండ సావిత్రి, సరస్వతి కోరారు. పలు గ్రామాల్లో గురువారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీల్లో చేరిన చిన్నారులకు స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్ర తినిధులు, ఆశ వర్కర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



ఎమ్మెల్యే పల్లాను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

జనగామ: ఎర్రవెల్లి ఫాం హౌజ్‌లో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడి యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. కాగా, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, బండారి లక్ష్మారెడ్డి, వినయ్ భాస్కర్, బాల్క సుమన్ తది తరులు పల్లాను పరా మర్శించినట్లు బీఆర్‌ఎస్ నాయకులు వెల్లడించారు.

పల్లా కోలుకోవాలని పూజలు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరుతూ పట్టణంలోని పోచమ్మ ఆలయంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు చేశారు. బిజ్జాల నవీన్‌గుప్తా, పంతులు ప్రభాకర్, అనంతుల ఆంజనేయులు, శ్రీనివాస్, రఘు ఠాగూర్, చల్ల శివ, దేవరకొండ నరేందర్, లక్ష్మీనారాయణ, తుంగ సతీష్ ఉన్నారు.

న్యాయం చేయండి

లింగాలఘణపురం: నా తండ్రి పోరెడ్డి యాదవరెడ్డి ఆస్తిని మా పాలివారు అక్రమంగా తప్పుడు కాగితాలు సృష్టించి పట్టా చేయించుకుని మాకు అన్యాయం చేశారని, వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మండల కేంద్రానికి చెందిన పోరెడ్డి ఎలేందర్‌రెడ్డి, అతని భార్య పోరెడ్డి భారతి తమగోడును వెళ్లబోసుకున్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా జరిగిన అన్యాయంపై అటు రెవెన్యూ, ఇటు పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేదని, ఇప్పటికైనా విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

చిల్పూరు: రైతులకు కాలానికి అనుకూలంగా వ్యవసాయానికి పనికొచ్చే నాణ్యమైన విత్తనాలను అందజేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిన్నపెండ్యాలలో బత్తిని రాజు, బెల్లం శివుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీకేఎస్ అగ్రిమాల్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రైతులకు విత్తనాలను ఎమ్మెల్యే విక్రయించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొడకండ్ల: మండలకేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులకు గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలకేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ధర్మారపు భిక్షపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌లు బైక్‌పై వస్తుండగా బ్లాక్ ఆఫీస్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కొడకండ్ల మైరేడిమేర్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. భిక్షపతి తలకు తీవ్ర గాయం కాగా సురేష్‌నాయక్‌కు కూడా గాయాలవడంతో వెంటనే మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెల్సుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

సంక్షిప్త సమాచారం

గుట్కాల స్వాధీనం

బచ్చన్నపేట: మండలంలోని పలువురి వద్ద ఉన్న గుట్కాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే అబ్దుల్ హమీద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కక్కెర్ల ప్రభాకర్ కిరాణం షాపులో రూ.1,240ల, ఆలింపూర్ గ్రామంలో కాపర్తి శ్రీనివాస్, కాపర్తి ఉపేందర్‌ల కిరాణం షాపుల్లో రూ. 4,450ల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గుట్కాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు. గుట్కాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్థికసాయం

చిల్పూరు: ఫత్తేపూర్ గ్రామానికి చెందిన సాంస్కృతిక కళాకారుడు భట్టు ధంజ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మృతుడు పేద కుటుంబానికి చెందడంతో దహన సంస్కారాల నిమిత్తం గ్రామానికి చెంది పల్లగుట్ట కార్యదర్శి బాపునాయక్, గుగులోత్ మధులు గ్రామ వాట్సాప్ గ్రూపు ద్వారా డబ్బులు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

పిడుగుపాటుకు పాడి గేదె మృతి

బచ్చన్నపేట: పిడుగు పాటుకు పాడిగేదె మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రంలోని చింతల కుంట వద్ద గురువారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఐలోని ఎల్లారెడ్డి వ్యవసాయ బావి వద్ద పశువులు కట్టేశాడు. మధ్యాహ్నం కురిసిన వర్షంతో పాటు పిడుగు పడి పాడి గేదె మృతి చెందింది. రూ.70 వేల విలువచేసే పాడిగేదె మృతి చెందిందని ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

పేదోడి సొంతింటి కల సాకారం

కొడకండ్ల: ఇందిరమ్మ ఇళ్లతో పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మసురం రవీందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.

విద్యుత్ అధికారుల కొత్త మొబైల్ నంబర్లు

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ పరిధిలోని విద్యుత్ అధికారులకు, సబ్‌స్టేషన్లకు కొత్త మొబైల్ నంబర్లు వచ్చాయి. ఏఈ నంబర్ 8712482729, సబ్ ఇంజనీర్ 8712482751, ఖిలాషాపూర్ లైన్ ఇన్‌స్పెక్టర్ 8712482818, మేకలగట్టు లైన్ ఇన్‌స్పెక్టర్ 87124 82817, ఖిలాషాపూర్ లైన్‌మెన్ 87124 82819, ఖిలాషాపూర్ సబ్ స్టేషన్ 8712482896, మేకలగట్టు సబ్‌స్టేషన్ 8712482897, అశ్వరావుపల్లి సబ్ స్టేషన్ 8712482899, మండెలగూడెం సబ్‌స్టేషన్ 8712482896 కొత్త నెంబర్లు వచ్చినట్లు ఏఈ రవీందర్ తెలిపారు.

ప్రమాదకరంగా పోతారం రోడ్డు



కోతకు గురైన రోడ్డు, కుంగిన కల్వర్టు

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి, పోతారం గ్రామాల మధ్యగల బీటీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనాదారులు భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. గత సంవత్సరం కురిసిన వర్షాల కారణంగా కల్వర్టు కుంగిపోగా కొంది దూరంలో రోడ్డు కోతకు గురైంది. రోడ్డు ప్రమాదకరంగా మారి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: అన్ని రంగాల్లో నియోజవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం లక్ష్మీనారాయణపురం, హరిజనకాలనీ(విష్ణుపురం), తొర్రూరు గ్రామాల్లో రూ. 35 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, సైడ్ డ్రెయినేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, బుర్క కుమారస్వామి, సోమిరెడ్డి, బిసు లలిత, బండిపెల్లి మణేమ్మ, గిలకత్తు సుధాకర్, అనుముల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి



కొడకండ్ల: మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. గురువారం రామన్నగూడెంలో సోమన్న అధ్యక్షతన నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ, యూత్ మండల అధ్యక్షుడు యాకేష్, రాంకోటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వైభవం చాటుదాం

దేవరుప్పుల: ప్రజాపాలన సంక్షేమ ఫలాలను ఇంటింటా చాటుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైభవాన్ని చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని భార్గవి గార్డెన్‌లో ఎంపీటీసీ, గ్రామ కోఆర్డినేటర్ల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించాలన్నారు. మండల పరిశీలకుడు యాకయ్య, బిల్లా సుధీర్ రెడ్డి, పానుగంటి సోమేశ్వరరావు, సురేష్ బాబు పాల్గొన్నారు.

యశ్వంతాపూర్ పాఠశాలలో విద్యార్థుల చేరిక



విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన పారలీగల్ వలంటీర్లు తదితరులు

జనగామ రూరల్: ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పారా లీగల్ వలంటీర్ బి.శేఖర్ బడిమానేసిన 13 మంది చిన్నారులను యశ్వంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం వి.దివాకర్‌రెడ్డి సమక్షంలో చేర్పించారు. కాగా, బాలబాలికల చదువుకు ఆర్థిక సాయం అందజేస్తామని ఏంజిల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతి దయాల్ తెలిపారు.

భూభారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం



నర్మెట: రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు

రఘునాథపల్లి/నర్మెట/బచ్చన్నపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంతో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం పలు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వారు పాల్గొని మాట్లాడారు. భూభారతి సదస్సులతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకం అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాలకుర్తి: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని బమ్మెర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు దార నాగయ్య నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. జోగు హరితకు రూ.5వేలు, మారెపల్లి వైష్ణవికి రూ. 3వేలు, గుర్రం నిఖిలకు రూ. 2వేలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు రాంమోహన్‌రావు, వెంకటేశ్వర్లు, నర్సిహస్వామి, యాకుబ్ పాష, స్వామి పాల్గొన్నారు.

మందకృష్ణ సన్మాన సభకు లక్షలాదిగా తరలిరావాలి

- వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం



మాట్లాడుతున్న గడ్డం కాశీం

జనగామ రూరల్: మందకృష్ణ సన్మాన సభకు కార్యకర్తలు లక్షలాదిగా తరలి రావాలని వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 19న హైదరాబాద్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ నిర్వహించనున్నట్లు, ఈసభకు దివ్యాంగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దివ్యంగుల ఆత్మబంధువుగా ఎంతో మేలు చేసిన మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, ధరావత్ స్వామి, పతి సిద్ధరాములు ఐలయ్య, తిప్పారపు బాలయ్య, పశువుల సోమయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు

ఎట్టకేలకు ఇంటికి చేరిన వివాహిత



తల్లిదండ్రులకు శ్రుతిని అప్పగిస్తున్న పోలీసులు

దేవరుప్పుల: వారం క్రితం సూసైడ్ నోట్ రాసి అదృశ్యమైన ఓ వివాహిత ఎట్టకేలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా పోలీసులు ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన దొంతికే కొమురయ్య, సిద్ధమ్మ కూతురు శ్రుతిని యాదాద్రి భువనగిరి జిల్లా రాయపల్లికి చెందిన ఆది పరమేశ్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి కూతురు పుట్టింది. ఈక్రమంలో సంసారంలో నెలకొన్న కలతలతో మానసిక పరిస్థితి సరిగ్గా లేక మనస్తాపం చెందిన ఆమె ఈనెల 6న పుట్టింట్లో తన రెండేళ్ల కూతురును వదిలేసి ఇక తాను బతకనని సూసైడ్ నోట్ రాసి వెళ్లిపోయింది. ఈవిషయమై తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై ఊర సృజన్‌కుమార్ కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు, గ్రామస్తుల విస్తృత గాలింపు చర్యలు చేపట్టగా ఆత్మహత్యకు పాల్పడలేదని ప్రాథమిక విచారణలో తేలింది. శ్రుతి మిత్రులు తదితరుల ద్వారా పాలు మరువని చిన్నారి కూతురు జీవితం విచ్ఛిన్నం చేయొద్దని ఎక్కడున్నా.. ఇంటికి రావాలనే సందేశాన్ని పోలీసులు పంపారు. ఎట్టకేలకు గత వారం నుంచి స్నేహితుల ఇంట్లో తలదాచుకున్న ఆమె గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. పోలీసులు కౌన్సెలింగ్ చేసి ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో పోలీసులు వ్యవహరించి శ్రుతిని అప్పగించడంతో బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేశ్ (S.R) : 9849921793 (జనగామ)
ఎన్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)